19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 13 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత

- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరవ
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 12 :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అర్ధరాత్రి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, అత్యవసర సేవల ఏర్పాట్లను సమీక్షించారు. భద్రతా ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేస్తూ, పోలీస్ అధికారులకు, సిబ్బందికి సెట్ ద్వారా సూచనలు, ఆదేశాలు ఇస్తూ అధికారులను, సిబ్బందిని సమన్వయ పరుస్తూ, రాత్రి వేళల్లో కూడా పటిష్టమైన బందోబస్తు ఉండేలా, అనుకోని సంఘటనలు జరిగితే

2లో

## ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

- అటకెక్కిన రూ.12 వేల హామీ
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- బీపీటీఎంఎం జాతీయ మహా సభల్లో విమర్శ




**చురకలు ప్రతినిధి, హైదరాబాద్ , ఏప్రిల్ 12 :** ఆర్టీసీ బస్సుల్లోమహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి దెబ్బతిన్న ఆటోడ్రయివర్ల సంక్షేమాన్ని విస్మరించిందని మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్ ఆరోపించారు. నెలకు రూ. వెయ్యి చొప్పను ఏడాదికి రూ. 12 వేలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీకి అతీగతీ లేకుండాపోయిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు అన్నదాతల ఆత్మ హత్యలే చూశామని, తాజాగా ఆటో డ్రయివర్ల ఆత్మహత్యలు మొదలయ్యాయన్నారు. ఇందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే ప్రధాన బాధ్యత అన్నారు. దేశం మొత్తంమీద ప్రయివేట్ రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న భారతీయ ప్రయివేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహాసభ (బీపీటీఎంఎం) సేవలను ఆయన కొనియాడారు. శనివారం ఘట్‌కేసర్ అన్నోజిగూడ లోని రాష్ట్రీయ విద్యాకేంద్రంలో ప్రారంభమైన ఆ యూనియన్ జాతీయ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశం నలుమూలల నుంచి సుమారు 400 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు. రెండు రోజులపాటు వారు ఈ సదస్సులోపాల్గొంటారు. ఆటో రిక్షా మొదలుకొని భారీ ట్రక్కుల వరకు నడుపుతున్న డ్రయివర్లకు అనేక సమస్యలు ఉన్నాయని, వారికి సామాజిక భద్రత, ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమాల విషయంలో మోదీ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందని వివరించారు. దేశమంతా ఆయుష్మాన్ భారత్ పథకం అమలు చేస్తోందన్నారు. దీన్ దయాల్ అంత్యోదయ పథకంతో పేదరిక నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం పాటు పడుతోందని తెలిపారు. రాష్ట్రంలో డ్రయివర్లతో పాటు అన్ని వర్గాల ప్రజల జీవితాలు బాగుపడాలంటే బీజేపీ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజాక్షేత్రంలో కేసీఆర్ ప్రభుత్వం అభాసుపాలు కావడానికి తొమ్మిదిన్నరేళ్లు పడితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొమ్మిదినెలల్లోనే ఆ పేరు తెచ్చుకుందన్నారు. ఇంత దరిద్రపు ప్రభుత్వాన్ని ఇంతవరకు చూడలేదని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ఆరుగ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయడం లేదని, 400 పైచిలుకు హామీలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు



పోయిందని, ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు బకాయిలు చెల్లించలేని స్థితికి చేరుకుందని అన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు అమలు కావడం లేదని, పనులు చేసిన సర్పంచులకు కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఆటో డ్రయివర్ల బాధలు పోవాలంటే , డ్రయివర్ల సమస్యలు తీరాలంటే బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. హెచ్ సీయూ భూముల్లో ఒక్క ఎకరాన్ని కూడా అమ్మకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.రవాణా కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతున్న బీపీటీఎంఎం, బీఎంఎస్‌లకు తాము అండగా ఉంటామన్నారు. మోదీ అధికారంలోకి వచ్చాక ప్రపంచంలో అయిదో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని, మూడో స్థానానికి ఎగబాకేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్న భారతీయులైనా ఇప్పుడు సగర్వంగా భారతీయులం అని చెప్పుకొగలుగుతున్నారని తెలిపారు.

**నంబర్ 1 తో సరిపెట్టుకోకూడదు... గ్రామ గ్రామానికి చేరాలి**

భారతీయ మజ్దూర్ సంఘ్ ఇప్పుడు దేశంలోనే నంబర్ 1 కార్మిక సంఘమని ఆ సంఘ జాతీయ అధ్యక్షుడు హిరణ్య పాండ్యాఅన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ అంకిత భావం కలిగిన కార్యకర్తల నిర్విరామ శ్రమ వల్ల ఇది సాధ్యమైందని అన్నారు. ఇది సంతోషదాయకమే అయినప్పటికీ దీంతో సంతృప్తి చెందకూడదని సూచించారు. దేశంలో ఇంకా

2లో

## మహిళలకు ప్రత్యేక పారిశ్రామిక పార్కులు

- ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు
- గ్రామీణ మహిళలకు ప్రాధాన్యం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 12 :** ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం హైటెక్స్ లో జూన్ 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న "ఫుడ్ ఏ ఫెయిర్" రెండో ఎడిషన్ బ్రోచర్ ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం, హైటెక్స్ ఎగ్జిబిషన్స్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సంయుక్తాధ్వర్యంలో ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆహార ఉత్పత్తిదారులు, ఆహార శుద్ధి నిపుణులు, ప్యాకేజింగ్ ఇండస్ట్రీ నిపుణులు, చెఫ్స్ తదితరులు ఈ ప్రదర్శనలో పాల్గొని వివిధ అంశాలపై మేధోపర చర్చలు చేస్తారన్నారు. ఐటీ, ఫార్మా మాదిరిగానే వ్యవసాయ, వ్యవసాయాధారిత పరిశ్రమల రంగంలోనూ తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలపడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ రంగంలో రూ.16వేల కోట్ల పెట్టుబడులు

2లో

కొండగట్టులో

## ఘనంగా చిన్నహన్మాన్ జయంతి

- తరలివచ్చిన లక్షలాది దీక్షాపరులు, భక్తులు
- భక్తులకు ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్
- భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల /మల్యాల, ఏప్రిల్ 12 :** కొండగట్టులో వెలసిన అంజన్న.... మీ అండా దండా మాకుండాలని కొబ్బరి కాయలు.. పూలూ పండ్లూ మీకు తెస్తిమయ్యా.. అంటూ పాటలు పాడుతూ, రామ నామ స్మరణలు, హన్మాన్ చాలీసాలు, అంజనేయ స్వామి దండకాలతో, ఆటపాటలతో అంజనేయ స్వామి దీక్షాపరులు శనివారం భక్తిపారవశ్యంలో మునిగితేలారు. అంజనేయ స్వామి మూల విరాట్టుకు పంచామృతాలతో అభిషేకాలు చేసి పట్టువస్త్రాలతో అలంకరించారు.

**వైభవోపేతంగా చిన్న హన్మాన్ జయంతి...**

ప్రతి సంవత్సరం చైత్ర మాసం పౌర్ణమి రోజున నిర్వహించే చిన్న హన్మాన్ జయంతిని కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. చిన్న జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి మూల విరాట్కు అభిషేకము, పంచామృత క్షరాభిషేకము, సహస్రనాగవల్లి అర్చన చేసి

2లో

## ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి ఏప్రిల్ 12 :** పట్టణం లోని గోల్ హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిఆరెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యా సాగర్ రావ్- సరోజన దంపతులు అనంతరం దేవాలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ 19వ,వార్డు ఇన్చార్జి న్యాయవాది ఆకుల ప్రవీణ్, బీమనతి సత్యం,భూమయ్య,చిన్నారెడ్డి, రామగిరి సత్యం,తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 12 :** బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి చౌరస్తా వద్ద శనివారం ప్రభుత్వ విప్ అడ్డూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లు స్థలం పరిశీలించారు. మహానేత బాబు జగ్జీవన్ రామ్ సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ముందు తరాలకు ప్రేరణగా ఉంటుందని ప్రజల కోరిక మేరకు జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ నిబంధనల క్రమంగా ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 12 :** ధర్మపురి మండలంలోని నక్కలపేట ఉన్నత పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానంలో చూడడం తమకు గర్వకారణమన్నారు. 2007-2008 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి పూర్తిచేసిన విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి, ఆనాటి తమ మధుర స్మృతులను నెమరు వేసుకోవడం నిజం గా మరచిపోలేని అనుభూతి అన్నారు.కార్యక్రమం అనంతరం గురువులైన పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు దాసరి భీమయ్య, బాలేరత్నాకర్, శారద, లక్ష్మణ్,గంగన్న ను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. చాలా కాలం తర్వాత మళ్లీ చిన్నపిల్లల మారి తరగతి గది జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

## ఘనంగా హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంతోపాటు కుమ్మరిపల్లె, పాశిగామ, రాజక్కపల్లె, తదితర గ్రామాల్లో శనివారం హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలను అంజన్న మాలదారులు,భక్తులు ఘనంగా జరుపుకున్నారు. కుమ్మరిపల్లె హనుమాన్ ఆలయంలో భక్తులు యజ్ఞాలు నిర్వహించారు.పలు ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు అన్న ప్రసాద వితరణ గావించారు. ఉదయంనుండి ఆలయాలు అంజన్న రామనామస్మరణతో మారుమోగాయి.

# ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి...**గ్రామ గ్రామానికి,మూల మూలలకూ బీఎంఎస్ చేరాల్సి ఉందన్నారు. సంఘ ప్రార్థనలో చెప్పినట్లు దేశం పరమవైభవ స్థితికి చేరేందుకు మనం ఇంకా శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పుడు దేశంలో అనుకూల వాతావరణం ఉన్నందున బీఎంఎస్,అనుబంధ యూనియన్ల విస్తరణకు మరింత కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఇతర యూనియన్లకు భిన్నమైందని అంటూ కార్మికుల కోసమే కాకుండా వారి కుటుంబసభ్యుల బాగోగుల గురించీ పట్టించు కుంటుందన్నారు.రోడ్డు ప్రమాదాల్లో వారు మరణించినప్పుడు కుటుంబానికి అండగా ఉండేందుకు రూ.10లక్షల ప్రమాద బీమా,సామాజిక భద్రత,కనీస వేతనాల అమలుకోసం పోరాడుతోందన్నారు.

**నిజాయతీయే బీఎంఎస్ బలం**

కమ్యూనిస్టు యూనియన్లు కార్మికుల నుంచి డబ్బులు వసూలు చేసి టీవీ చానల్ ప్రారంభించి పబ్బం గడుపుకుంటుండగా బీఎంఎస్ నిజాయితీగా కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతోందని ఆ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ అన్నారు. అసంఘటిత రంగ కార్మికుల కోసం బీఎంఎస్ నిర్విరామంగా శ్రమిస్తోందన్నారు. రాజకీయాలకు అతీతంగా సమస్యలపై పోరాడుతోందని తెలిపారు. దేశవ్యాప్తంగా రవాణా రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఎంఎస్ అనుబంధ బీపీటీఎంఎం చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు.దేశం నలుమూల నుంచి వచ్చిన రవాణా రంగ కార్మికులకు ఆయన తెలంగాణ పక్షాన స్వాగతం పలికారు. ఆల్ ఇండియా ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసభ జాతీయ అధ్యక్షుడు ఆశిష్ దత్తా, ప్రధానకార్యదర్శి రవిశంకర్ అల్లూరి, దక్షిణ క్షేత్ర బాధ్యులు దురైరాజ్, జాతీయ నాయకులు వీఆర్ వాత్సాయన్, మల్లేశం, బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రతినిధులను ఆకట్టుకున్నాయి.

# కొండగట్టులో ఘనంగా చిన్నహన్మాన్ జయంతి

**మొదటి పేజీ తరువాయి...**స్వామి వారి మూలవిరాట్టుకు పట్టు వస్త్రాలు అలంకరించి వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించారు.

**ఉప్పెనలా తరలివచ్చిన దీక్షాపరులు..**

జయంతి ఉత్సవాల్లో రెండో రోజు సాయంత్రం వరకు భక్తుల రాక పల్చగానే ఉండగా శుక్రవారం సాయంత్రం నుండి చీమల దండులా స్వామి దీక్షాపరులు కొండగట్టుకు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి పాదయాత్రగా తరలివచ్చిన దీక్షాపరులు గుట్ట కింద చెట్ల కింద సేదతీరి ఎండ తగ్గగానే గుట్ట మీదికి ఉప్పెనలా రావడం ప్రారంభమైంది. చిన్న హన్మాన్ జయంతిని పురస్కరించుకొని నలు మూలల నుండి కాలినడకన, వివిధ వాహనాల్లో దీక్షాపరులు, భక్తులు లక్షకు పైగానే కొండగట్టుకు చేరుకున్నారు. కొండగట్టుకు చేరుకున్న భక్తులు అత్యంత నియమ నిష్టలతో తాము తీసుకున్న మండల, అర్ధమండల, 11 రోజుల ఆంజనేయ స్వామి దీక్షలను



స్వామి వారి సన్నిధిలో విరమించారు. దీక్షలను విరమించిన భక్తులు స్వామి వారికి తలనీలాలు సమర్పించి పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకొని ఇరుముడులు ముట్టచెప్పి మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఆరు గంటల నుండి జయంతి రోజైన శనివారం సాయంత్రం వరకు దీక్షావిరమణ కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహించడం వల్ల భక్తులు సాఫీగా మాల విరమణ చేశారు.

**పకడ్బందీ చర్యలతో సాఫీగా సాగిన కార్యక్రమాలు..**

జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ రఘుచందర్, మల్యాల సిఐ నీలం రవి, వివిధ పోలీస్ స్టేషన్ల నుండి వచ్చిన సీఐలు, ఎస్సైలు తమ సిబ్బందితో భక్తులు అధికంగా ఉండే ప్రాంతాల్లో పకడ్బందీగా చర్యలు చేపట్టి దీక్షాపరులు సాఫీగా మాల విరమణ, కేశఖండనం, దర్శనం. ప్రసాదాల కొనుగోలు చేసుకొని స్వామి వారిని దర్శించుకొని తిరిగి వెళ్లారు. కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం అర్ధరాత్రి ఆలయానికి చేరుకుని స్వయంగా బందోబస్తు చర్యలను పర్యవేక్షించారు.

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు...**

జయంతికి వచ్చే దీక్షాపరులు, భక్తుల కోసం, ఉత్సవాల్లో సేవలందిస్తున్న పారిశుద్య కార్మికులకు కరీంనగర్కు చెందిన రాజ మహాలక్ష్మీ సేవా సమితి వారు 2వేల మంచినీటి బాటిల్లను అందచేశారు.జయంతి సందర్భంగా పలు సేవా సంఘాల వారు దీక్షాపరులకు, భక్తులకు అన్నదానం. అల్పామారం. మజ్జిగ, మంచినీల్ల ప్యాకెట్లు అందచేశారు. గుట్ట కింద రెవెన్యూ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిక ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత ప్రారంభించారు.

**అంజన్నను దర్శించుకున్న విప్, ఎమ్మెల్యేలు....**

ఆంజనేయ స్వామి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యంలు కొండగట్టుకు వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజాధికార్యక్రమాలు ఆచరించారు.

### హనుమాన్ జయంతి సందర్భంగా

# ర్యాలీకి పటిష్ట బందోబస్తు

**-కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 12 :** హనుమాన్ జయంతి సందర్భంగా శనివారంనాడు కరీంనగర్ నగరంలో నిర్వహించు వీర హనుమాన్ విజయయాత్ర కొరకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ విధుల్లో పాల్గొంటున్న అధికారులకు ఆయన బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 450 మంది పోలీసు అధికారులు ఈ బందొబస్తు విధుల్లో పాల్గొంటున్నరన్నారు. సున్నితమైన ప్రాంతాల్లో స్టాటిక్ ఫోర్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, రూఫ్ టాప్, మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు ఇలా పలు రకాల విధులు కేటాయించామన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చోట్ల దారి మళ్లింపు చర్యలు చేపట్టామని తెలిపారు.వీర హనుమాన్ విజయాత్ర ర్యాలీ కి పోలీస్ శాఖ తరపున అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టామని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.



## చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు పటిష్ట భద్రత



**మొదటి పేజీ తరువాయి...**తక్షణమే స్పందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.అంతేకాక, భక్తులతో స్వయంగా మాట్లాడి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. హనుమాన్ జయంతి నేపథ్యంలో ప్రజల భద్రతే ముఖ్యమని, అన్ని విభాగాల సమన్వయంతో హనుమాన్ జయంతిని శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మహిళలకు ప్రత్యేక పారిశ్రామిక పార్కులు

**మొదటి పేజీ తరువాయి...**వచ్చాయని, అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 7150 ఎకరాల్లో 14 స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్స్ ఉన్నాయని, రాబోయే రోజుల్లో టైర్ 2, టైర్ 3 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యమిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 6800కు పైగా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఉన్నాయని, కొత్తగా ఏర్పాటు చేసే ఔత్సాహికులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ మల్సూర్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ డైరెక్టర్ అఖిల్, “ఫుడ్ ఏ ఫెయిర్” నిర్వాహకులు శ్రీకాంత్, టీజీ శ్రీకాంత్, విశాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలింగ్‌తో వృద్ధుల కేసులు పరిష్కారం



**చురకలు ప్రతినిధి,జగిత్యాల ఏప్రిల్12 :** కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరిఆశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వెల్మల ప్రకాష్ రావు, హన్మంత్ రెడ్డి,ఎం డి.యాకూబ్, పబ్బా శివానందం,విజయలక్ష్మి తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులు చేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని సారంగపూర్,మెట్ పల్లి,మేడిపల్లి, కథలపూర్,గొల్లపల్లి,వెల్క టూర్ మండలాలకు చెందిన ఆ కొడుకులను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు.ఈ కౌన్సెలింగ్‌లో మెట్ పల్లి మండల కేంద్రానికి చెందిన నిజామాబాద్‌లో పనిచేస్తున్న కారుణ్య నియామక ఉద్యోగి గంజాల నరేశ్, మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సందల భూమయ్య,కథలపూర్ మండల కేంద్రానికి చెందిన చిలుకల వేణు గోపాల్, సారంగపూర్ మండల కేంద్రానికి చెందిన గంగాధర్,వెల్క టూర్ మండల కేంద్రానికి చెందిన జాగర్ల భాస్కర్,గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన కాపల్లి మోహన్ జగిత్యాల పట్టణంలోని కల్ముల ప్రభాకర్ లు ఉన్నారు.కన్న కొడుకులు తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో, బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉందని,కారుణ్య నియామక ఉద్యోగులు తమ తల్లిని,కుటుంబ సభ్యులను నిరాదరిస్తే వారు చేసే ఉద్యోగం నుంచి నియామక ఉన్నతాధికారి వారిని ఉద్యోగం నుంచి సస్పెన్షన్,ఆ తర్వాత ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రాలు రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రుల ను తమ వెంట తీసుకెళ్లారు.

# జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రతిజ్ఞ




**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్ధండి గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఏర్ధండి గ్రామంలో శని వారం నిర్వహించారు.జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బోరుగం రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి,ఎస్సీ సెల్ మండలఅధ్యక్షులు దుదిగం గంగాధర్,మండల మాజీ పార్టీ అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు లక్కం నర్సక్క,మాజీ ఉప సర్పంచ్‌రాజ్‌కుమార్,దశరథ్, శ్రీరామ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు క్యాతం తిరుపతి రెడ్డి,మాజీ ఎంపీపీ నేరెల్ల దేవేందర్, మాజీ ఎంపీటీసీ లు పొనకంటి వెంకట్, జలేశ్,రమేష్, కొప్పుల వెంకట్, పెద్దులు శివారెడ్డి,నల్ల రమేశ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తిప్పిరీ అశోక్,బూస రాజేశ్వర్, వేముల సుగుణకర్ రావు,శంకర్ రెడ్డి, దమెర శ్రీను,బండిరాజేశ్,నల్ల రామ రాజు,పవన్,వాల్గొట్ నరేష్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# సంప్రదాయ రీతిలో హనుమజ్జయంతి వేడుకలు





**రామ కిష్టయ్య సంగన భట్ల...**

తెలంగాణ లోని ప్రాచీన పుణ్య క్షేత్రాలలో నొకటియై, పవిత్ర గోదావరీ నదీ తీరాన వెలసి, పలు దేవాలయాల సముదాయంతో అలరారుతున్న పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రంలో శని వారం హనుమజ్జయంతి వేడుకలు సంప్రదాయ రీతిలో జరిగాయి. అంజనీ పుత్రుడైన మారుతి శరణు ఘోషలు, జయజయ ధ్వనాలు, భగవన్నామ స్మరణలు, భక్తి సంగీతాలు, వేద మంత్రాలతో సనాతన క్షేత్రంలో భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. ఉదయాత్పూర్వం ప్రత్యేకించి హన్మాన్ దీక్షాపరులు పవిత్ర గోదావరిలో మంగళ స్నానాలను ఆచరించి, నదీతీరాన గోదావరీ భద్రానదీ సంగమ స్థానాన వెలసిన దక్షిణాభిముఖుడైన భక్తాంజనేయ స్వామిని దర్శించు కున్నారు. చారిత్రిక, పౌరాణిక నేపథ్యాన్ని కలిగిన ఈ ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా ఉదయం ఆరు గంటలనుండి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, మన్యుసూక్త సంపుటి, సుందరాకాండ పారాయణాది ప్రత్యేక పూజలను అనువంశిక అర్చకులు మధ్వాచారి కపిల్ కుమార్ ఆద్వర్యంలో సాంప్రదాయ వేదోక్త రీతిలో నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాంతర్గత ఆంజనేయస్వామి ఆలయంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, చైర్మన్ జక్కు రవీందర్ ధర్మకర్తల ఆధ్వర్యంలో, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, సంపత్ కుమార్, సంతోష్ శర్మ, స్థానిక వేదపండితులు, అర్చకులు వొద్దిపర్తి నరసింహ మూర్తి , కళ్యాణ్ కుమార్ , కార్తీక్ ,నంబి అరుణ్ కుమార్, సూపరింటెండెంట్‌కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.అలాగే చింతామణి చెరువు కట్ట సమీపాన అంజన్న సన్నిధిలో వేదవిదులు...కలశ గణపతి పూజ, పుణ్యాహ వాచనం, పురుష సూక్త, షోడశోపచార పూజలు, రుద్రాభిషేకం, మన్యుసూక్త, పురుషసూక్త, లక్ష్మీసూక్త పంచోపనిషత్ యుక్త అభిషేకాలు, అష్టోత్తరశతి నామార్చనలు, సుందరాకాండ పారాయణాలు, సప్తహారతులు, మంత్రపుష్పాది కార్యక్రమాలను నిర్వహించారు.ఉపవాస దీక్షాదక్షులైన హన్మాన్ భక్తులు దేవస్థానంలో దర్శనాలు చేసుకుని, ప్రసాదాలనుకొని, పరమాన్నాలుగా గ్రహించారు. రామ మందిరంలో తాడూరి రఘునాథ్ శర్మ,, బాల కిష్టయ్య శర్మ,బలరాం శర్మ సాంప్రదాయ పూజనొనరించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛమైన త్రాగు నీటి సరఫరా చేశారు. దేవస్థానం వద్ద చైర్మన్ జక్కు రవీందర్ ధర్మ కర్తలు చల్లని మజ్జిగ అందించారు. గడ్డ హనుమాన్ దేవాలయ సమీపాన్ ఇందారపు రామయ్య, వేణుగోపాల్ మార్గదర్శకత్వంలో భోజనాలు ఏర్పాటు చేశారు.

## అన్నపూర్ణ దేవి విగ్రహం ప్రతిష్ఠకోసం విరాళం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఎప్రిల్ (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో అతిపురతన మహదేవుని శివలయం లో బిన్నం అయిన అన్నపూర్ణ దేవి విగ్రహం పున ప్రతిష్ఠ కోసం శనివారం వేములకుర్తి విధ్యుత్ లైన్ మెన్ కోలిపాక రాజు-వనిత దంపతులు రుపాయలు 16 వేల 5 వందలు విరాళం ను అలయాల అభివృద్ధి కమిటీ కి అందచేశారు. ఈకార్యక్రమంలో అలయకమిటీ అధ్యక్షుడు బర్మ మల్లయ్య, ఉపాధ్యక్షునికోటగిరి శ్రీనివాస్, కోశాధికారిగుడ్ల శ్రీధర్, రైటర్ కత్రోజి సాయికృష్ణ,కమిటీ సభ్యులు రాధరపు దేవదాస్,ఆరె వినయ్, తోపారపు ప్రభాకర్, రౌతు నర్సయ్య, సున్నం భూమన్న, దోనికెన గంగన్న, దాసరి రాజు, రాసమల్ల లక్ష్మిరాజం, పాతర్ల రెడ్డి, సుంకిసాల ధర్మగౌడ్, మగ్గిడి గంగారాం, బుక్య దత్తాద్రి,బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఏప్రిల్ 12 :** హనుమాన్ జయంతి పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణంలోని పలు దేవాలయాల్లో పెద్ద ఎత్తున భక్తులు ఆంజనేయస్వామి దర్శనం చేసుకున్నారు పట్టణంలోని హనుమాన్ ఆలయాలలో ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజలు చేశారు అన్న ప్రసాద కార్యక్రమాలు చేశారు.కాశీ బాగ్ హనుమాన్ ఆలయంలో హెూమం చేశారు అలాగే గోల్ హనుమాన్ ఆలయంలో పలుమాలవీధుల్లో ఆంజనేయస్వామి వారిని పల్లకి సేవలో ఊరేగింపు చేశారు.

## హనుమంతుడి దీవెనలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలి ఎమ్మెల్యే





**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , ఏప్రిల్ 12 :** హనుమాన్ జయంతి సందర్భంగా ఈరోజు నియోజకవర్గం లో పలు ఆంజనేయ స్వామి వారి ఆలయలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్..ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.పూజా కార్యక్రమాల అనంతరం తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనాలు అందజేశారు.రామభక్తుడు, వాయునందనుడు, పవనసుతుడు అయిన ఆంజనేయుడి అనుగ్రహం ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని హనుమంతుడి దీవెనలతో కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరు సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే సంజయ్ కోరుకున్నారు.

# సీఎం,సాధారణ పరిపాలన శాఖకు హృదయపూర్వక ధన్యవాదాలు



**చురకలు టౌన్ విలేకరి,మెట్ పల్లి , ఏప్రిల్ 12 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ-ఖతార్ I ఖాజా నిజాముద్దీన్ (కన్వీనర్ - తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ఖతార్) తరపున, ఈరోజు శుక్రవారం, ఏప్రిల్ 11, 2024న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జనరల్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఆర్ఐ) కమిటీకి ఎన్ఆర్ఐ పరిష్కార బృందాన్ని ఏర్పాటు చేయడంలో వారి దార్శనిక చొరవకు మా ప్రగాఢ మరియు అత్యంత హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేయడానికి సమావేశమయ్యాము. ఈ ఆలోచనాత్మకమైన మరియు సమయానుకూలమైన చర్య కేవలం పరిపాలనా చర్య కంటే ఎక్కువ - ఇది సరిహద్దులను దాటి చేరే కరుణ, సమగ్రత మరియు నాయకత్వం యొక్క నిజమైన ప్రతిబింబం. అరేబియా గల్ఫ్ అంతటా నివసిస్తున్న వేలాది మంది తెలంగాణవాసులకు, ఈ చర్య భరోసాను మాత్రమే కాకుండా కొత్త అనుబంధ భావనను కూడా తెస్తుంది. తరచుగా, ఎన్ఆర్ఐలు భూమి, చట్టపరమైన విషయాలు లేదాసామాజిక సంక్షేమానికి సంబంధించిన దూరం నుండి పరిష్కరించడం కష్టతరమైన ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కొంటారు. ఈ సమస్యలను గుర్తించి,నిర్దిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా, మా నాయకత్వం ప్రతి తెలంగాణ పౌరుడి శ్రేయస్సు కోసం అసాధారణమైన నిబద్ధతను ప్రదర్శించింది,వారు ఎక్కడ నివసిస్తున్నారనే దానితో సంబంధం లేకుండా. ఈ బృందం ఏర్పాటు ఒక శక్తివంతమైన సందేశాన్ని పంపుతుంది: విదేశాలలో నివసిస్తున్న తెలంగాణ కుమారులు మరియు కుమార్తెలైన మమ్మల్ని మరచిపోలేదు. మా గొంతులు ముఖ్యమైనవి, మా ఆందోళనలు చెల్లుబాటు అవుతాయి,మా మాతృభూమితో మా సంబంధం బలంగా ఉంది, వినే, అర్థం చేసుకునే మరియు చర్య తీసుకునే ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఈ చొరవ నిస్సందేహంగా తెలంగాణ మరియు దాని ప్రపంచ దయాస్పోరా మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది. ఇది సహాయం కోరడానికి మాకు ఒక వేదికను మాత్రమే కాకుండా గర్వం మరియు ఆశను అనుభవించడానికి ఒక కారణాన్ని కూడా ఇస్తుంది. మా హృదయాలలో మనం మోస్తున్న మూలాలు ఇప్పటికీ స్వదేశంలో పెంపొందుతున్నాయని ఇది మాకు హామీ ఇస్తుంది. ముఖ్యమంత్రి మరియు అంకితభావంతో కూడిన కమిటీ, ఈ అర్థవంతమైన అడుగుకు ధన్యవాదాలు., మీ నాయకత్వం మాకు స్ఫూర్తినిస్తూనే ఉంది మరియు ఈ సంజ్ఞ ఎప్పటికీ లోతైన గౌరవం మరియు కృతజ్ఞతతో గుర్తుండిపోతుంది. జై తెలంగాణ!

# హనుమాన్ జయంతి ఉత్సవాలు

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**
**-ఆలయాలలో అన్నదాన కార్యక్రమాలు**
**హన్మాన్ చాలిసా పారాయణం చేసిన భక్తులు**





**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (12) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,ఫకిర్ కోండాపుర్, యామపుర్, వేములకుర్తి, బర్దిపుర్,ములరాంపుర్, ఎర్దండీ, కోమటికోండాపుర్,కేశాపుర్, కోజన్ కోత్తుర్,అమ్మకపెట్,డబ్బ, ఇబ్రహిం పట్నం, ఎర్రపుర్ గ్రామలలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా అలాయలలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అలయ అభివృద్ధి కమిటీ, గ్రామ అభివృద్ధి కమిటీ, అంజనేయస్వామీ దిక్ష స్వాములు అధ్వర్యంలో పంచామృత అభిషేకం, భక్తుల సౌకర్యం కోసం అన్నిఎర్పాట్లు చేశారు. భక్తులు స్వామి వారినీ దర్షించుకుని ప్రత్యేక పుజలు నిర్వహించారు. అంజనేయస్వామీ దిక్ష పరులు స్వామి వారి చిత్రపటన్ని ఉరేగింపుచేసీ హన్మన్ చాలసా పారయణం చేశారు. అనతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో అలాయ అర్చకులు, అయాగ్రామల ప్రజాప్రతినిధులు,అలయ కమిటీ సభ్యులు, గ్రామఅభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్లూరి గెలుపు మొక్కు తీర్చుకున్న గ్రామ యూత్ అధ్యక్షులు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 12 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట కు చెందిన కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షులు, బుగ్గారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినోద్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల సమ యంలో అడ్లూరి లక్ష్మన్ కుమార్ గెలువాలని కిషన్ రావు పేట నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేస్తానని మొక్కిన మొక్కును అంజన్న మాల ధరించి హనుమాన్ చిన్న జయంతిని పురస్కరించుకొని శని వారంపాదయాత్ర చేసి మొక్కు తీర్చు కున్నట్లు తెలి పారు. ఎలక్షన్ ముందు గానే పాదయాత్ర చేస్తానని నిర్ణయించి నప్పటికి,మండల పార్టీ అధ్యక్షు లు శైలేందర్ రెడ్డి, అడ్లూరి లక్ష్మన్ కుమార్ కు చెప్పడంతో గెలిచిన తర్వాత పాదయాత్ర చేయుమని కోరగా అప్పుడు పాదయాత్రను వాయిదావేసి నట్లు, ప్రస్తుతం అడ్లూరి లక్ష్మన్ కుమార్ ఎమ్మెల్యేగా గెలువడం తో పాటు ప్రభుత్వ విప్ కావడం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంతో రెట్టింపు సంతోషంతో అంజన్న మాల ధరించి దీక్షలో గ్రామం నుండి కొండగట్టువరకుపాదయా త్రచేసి అంజన్నను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నట్లు వినోద్ తెలిపారు. కొండగట్టు అంజన్న దయతో అడ్లూరి రాజ కీయాల్లో రాణించి మరిన్ని ఉన్నతమైన పదవులు అలంకరించాలని కోరుకొంటున్నట్లు తెలిపారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి



**చురకలు విలేకరి, బీర్ పూర్, ఏప్రిల్ 12 :** ఈనెల 14న జరిగే రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతిని విజయ వంతం చేయాలని ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ బొల్లి శేఖర్ అన్నారు. శని వారం మండలంలో గ్రామాల్లో తిరుగు తూ యువతతో మాట్లాడి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతిని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కన్వీనర్ బొల్లి శేఖర్ ను అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పూదూరి శోభన్ లక్ష్మీరాజ్యం ఉత్సవ కమిటీ కో కన్వీనర్ నక్క జీవన్,బొల్లారపు దివాకర్,నక్క గంగ రాజం,బొల్లారం గిరిధర్, మల్యాల అనిల్,చిత్రశివకృష్ణ,నక్క అంజి, ఓరగంటి రాజేష్,బొల్లి కుమార్ స్వామి, సింగారపు లవకుమార్,నక్క సాయి, నక్క విష్ణుఅభి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వంజరి సంఘం వారి తరపున ఎంపీ ధర్మపురి అరవింద్‌కు ఆహ్వానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి , ఏప్రిల్ 12 :** ఏప్రిల్ వేములవాడలో నిర్మించబోయే వంజరిభవన్ భూమి పూజ మహోత్సవానికి హాజరు కావాలని జగిత్యాల జిల్లా వంజరి సంఘం అధ్యక్షులు బొమ్మల శంకర్ నిజామాబాద్ జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ ని మరియు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ని మరియు నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులాచారి ని కలిసిన తెలంగాణ వంజరి సంఘం ఉపాధ్యక్షులు మాస్టర్ శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాలేరు (గడ్డం) శ్రీనివాస్, గోపాల్ శ్రీనివాస్ మరియు మాయ వార్ సాయిరాం , నిజామాబాద్ వంజరి సంఘం జిల్లా అధ్యక్షులు బోనేకర్ భూమన్న వంజర సంఘం నాయకులు పోతాన్కర్ లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, మామిడిపల్లి వాస్తవ్యులు గంగోని సంతోష్ మరియు సత్తకపల్లి వాస్తవ్య లు నల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల హక్కులు కాపాడాలి



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 12 :** కంతి మోహన్ రెడ్డి తర తరాలుగా ఆర్థికంగా, సామాజికంగా వెనకబడ్డ ఆదివాసుల్ని, వారి భవితరాల్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందని టిజెయాస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరి మేరి మండలం జోడెన్ ఘాట్ లో శనివారం మొదలైన తుడుం దెబ్బ మూడు రోజుల రాష్ట్ర మహా సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివాసుల సంపద దోపిడీకి గురి కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి ప్రభుత్వం పై ఉందని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ కోదండరాం, టిజెయాస్ నాయకులు చింతకుంట శంకర్, పసునూరి శ్రీనివాస్, ఆదివాసీ హక్కుల పోరాటసమితి నాయకులు పాల్గొన్నారు.

## గండి హనుమాన్ ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, ఏప్రిల్ 12 :** హనుమాన్ జయంతి సందర్భంగా గండి హనుమాన్ ఆలయం లో స్వామి వారిని దర్శించుకున్న మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్. వారితో పాటు దేవాలయ కమిటీ చైర్మన్ ఏనుగు రామానుజం రెడ్డి,సంతోష్,సత్యనారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,కల్లెడ గంగాధర్, ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్,జీదుల శ్రీలోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 12 :** రానున్న రోజుల్లో నిరంతర విద్యుత్ సరఫరా చేయడం కొరకు ఆదివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిదిలోని భవానినగర్, బుడుగజంగాలకాలని, అయ్యప్పగుడి,శాంతినగర్, పద్మనాయక దగ్గర,కరీంనగర్ డైరీ , కరీంనగర్ రోడ్ ఏరియా,నర్సింగాపూర్ రోడ్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఏరియాలో చెట్ల కొమ్మలు తొలగించుట కొరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డివిజనల్ ఇంజినీర్ ఏ.రాజి రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

# నేడు మంథని నియోజకవర్గంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్(మంథని) ఏప్రిల్ 12 :** మంథని నియోజకవర్గంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం పర్యటించనున్నారు ఆయన వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు క్యాంపు కార్యాలయపు వ్యక్తిగత సహాయకులు ఆకుల శేఖర్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటలకు మంథని శ్రీపాద చౌక్, రావుల చెరువు కట్ట వద్ద శ్రీపాద విగ్రహం వద్ద, ఉదయం 9-30కి కాటారం లోని శ్రీపాద రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించనున్నారు. ఉదయం 10 గంటలకు కాటారం నూతన జిపి బిల్డింగ్ వద్ద డి ఎం ఎఫ్ టి 50 లక్షలతో నిర్మించిన కాటారం నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారు.కాటారం మండలానికి సంబంధించిన 1 కోటి రూపాయలతో స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్ నిర్మాణం (వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోచ్, బ్యాడ్మింటన్ కోర్టు,ఓపెన్ జిమ్, క్రికెట్ నెట్,) శంకుస్థాపన మరియు 14 లక్షలతో కాటారంలో చిల్డ్రన్స్ పార్క్,2 కోట్లతో పిడబ్ల్యు రోడ్డు దామరకుంట నుండి మానేరు వరకు బీటీ రోడ్, శంకుస్థాపన చేయనున్నారు. 3 కోట్లతో ఒడిపిలవంచ నుండి గూడూరు జెడ్పీ రోడ్డు వరకు బీటీ రోడ్డు, నిర్మాణానికి భూమి పూజ నిర్వహించనున్నారు.3 కోట్ల,95 లక్షలతో పిడబ్ల్యు రోడ్డు టు ధన్వాడ బూడిద పల్లి వరకు బీటీ రోడ్డు, అలాగే 2 కోట్లతో గుండ్రాతుపల్లి నుండి ఉట్లపల్లి పోచమ్మ టెంపుల్ వరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభం చేస్తారు. 1కోటి 90 లక్షల రూపాయలతో కాటారం మండలంలోని గ్రామాలలో ఎస్సీ కాలనీలో అంతర్గత సిసి రోడ్డు మరియు సైడ్ డ్రైన్స్ నిర్మాణకు శంకుస్థాపన చేయనున్నారు.కాటారం, మహాముత్తారం, మలహర్ రావు,మహాదేవ్ పూర్, సంబంధించి ప్రతి మండలానికి ఒక వైకుంఠ రథమును అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి నాలుగు మండలాలకు అందజేయనున్నారు, కోటక్ మహేంద్ర సి ఎస్ ఆర్ నుండి అందిస్తున్న అంబులెన్స్ ను పలిమెల మండలానికి మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి అందజేయనున్నారు.ఉదయం 11: 30 నిమిషాలకు శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షలు, అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని బి ఎల్ ఎం గార్డెన్స్ కాటారంలో మంత్రి చేతుల మీదుగా కంటి అద్దాలను పేషెంట్లకు అందజేయనున్నారు. సీఎంఆర్ఎఫ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ద్వారా మంజూరైన చెక్కులు కాటారం, మహాదేవపూర్, మహ ముత్తారం, మలహర్ రావు, పలిమెల మండల కు సంబంధించి 243 మంది లబ్ధిదారులకు 1కోటి 90 లక్షల విలువ వేసి చెక్కులను మంత్రి చేతుల మీది పంపిణీ చేయనున్నారు.మధ్యాహ్నం 3 గంటలకు ధన్వాడ పాఠశాలలో 100 డేస్క్ బెంచ్ లను కాటారం మండలానికి సంబంధించిన 8 పాఠశాలలకు అందించనున్నారు, సబ్ స్టేషన్ వద్ద 1కోటితో ఏర్పాటుచేసిన పి టి ఆర్ ను ప్రారంభోత్సవం చేయనున్నారు, ధన్వడలోని సోలార్ ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని చంద్రశేఖర్ తెలిపారు.

# పెద్దపల్లి డిసిపిని కలిసిన డీవీఎంసీ మెంబర్ బొంకూరి మధు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 12 :**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి డిసిపి (డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్) పుల్ల కరుణాకర్ ను కలిశారు, పెద్దపల్లి డిసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన పుల్ల కరుణాకర్ కు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య సీనియర్ జర్నలిస్టు,, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధులు,బొకే అందించి శాలువతో సన్మానించారు, జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు,ఎస్సీ ఎస్టీ లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను డీసీపీ దృష్టికి తీసుకువెళ్లారు డీసీపీని కలిసిన వారిలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కురుమ పల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, (గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ) సీనియర్ జర్నలిస్టు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు తో పాటు, జిల్లా కో కన్వీనర్లు, సంకెనపల్లి లక్ష్మణ్, భూపెల్లి ప్రసాద్, బీసీ ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కట్కూరి,సందీప్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, పెద్దపెల్లి మండల అధ్యక్షులు బోసెల్లి నారాయణ, కమాన్ పూర్ మండల అధ్యక్షులు అంబటి కనకయ్య, జిల్లా సీనియర్ నాయకులు దాసరి రామస్వామి, వివిధ దళిత సంఘాల నాయకులు ముండయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో మరణించిన

# వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలి

**-పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 12 :** పెద్దపల్లి జిల్లాలో ఇసుక లారీలు ఢీకొని రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి అని పెద్దపెల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గాంచలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి పర్యటించారు. మొదటిసారిగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు రావడంతో కోదాడ సతీష్ మత్స్యగిరి రాము మట్ట శంకర్ జంగేపల్లి అజయ్ తదితరులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన బైక్ ర్యాలీ నిర్వహించి అంగన్వాడి సెంటర్ ను మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి వార్డు సభ్యుల నుండి ఎంపీ వరకు పోటీ చేసి గెలుపొందు తామని అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎనిమిది స్థానాలను తెలంగాణలో బిజెపి గెలుపొందిందని అలాగే ఎమ్మెల్యేగా 8 స్థానాలు గెలుపొందడం జరిగిందని స్పష్టం చేశారు. ఇప్పటివరకు కాంగ్రెస్ తెలుగుదేశం బి ఆర్ ఎస్ పార్టీలు తెలంగాణలో పాలించాయని యువతకు కానీ ప్రజలకు కానీ ఏమి లాభం చేరకూరలేదని బిజెపికి ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణలో నిరుద్యోగ సమస్య తోపాటు ప్రతి సమస్యను తీర్చడం జరుగుతుందని స్పష్టం చేశారు.

పెద్దపల్లి జిల్లాలో ఇసుక మరియు నల్ల మట్టి అక్రమ రవాణా జరిగిన పట్టించుకునే నాధుడు కరువాయాడని అన్నారు.అలాగే మంత్రి శ్రీధర్ బాబు మంథని కి ఐటి తీసుకురావాలని పేర్కొన్నారు. వేరే పార్టీల రాజకీయ నాయకులు ఎవరైనా బెదిరిస్తే బిజెపి కార్యకర్తలు బెదిరేది లేదని మీకు అండగా ఉండాలని అన్నారు.ప్రతి కార్యకర్త కష్టపడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపియంగా పనిచేయాలని బిజెపి పార్టీ అన్ని స్థానాల్లో గెలిచి తీరాలని అన్నారు. మండల శాఖ అధ్యక్షుడు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మట్ట శంకర్ దండే లక్ష్మీనారాయణ, మత్స్యగిరి రాము, జంగేపల్లి అజయ్, వడ్లకొండ తిరుపతి, మల్లారపు ఆరుణ్ ,భూపల్లి మొండయ్య, బర్ల రమేష్,బర్ల సదయ్య,సాగంటి లక్షణ స్వామి,కొమ్ము శ్రీనివాస్,అగ్గి శ్రవణ్, పిల్లిచంద్రయ్య,దండే రమేష్,పడాల కనకయ్య,అరికటి ఓంకార్ తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్లో ఎలక్ట్రిషియన్స్ వెంటనే నియమించాలి

**-టీబీజీకే ఎస్ నాయకులు.ఐలి శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 12 :** పోతన కాలనీలో నీ సబ్ స్టేషన్ లో వెంటనే పర్మినెంట్ ఎలక్ట్రిషన్ను నియమించాలని టీబీజీకేఎస్ నాయకులు ఐలి శ్రీనివాస్ ఆర్ జి టు జి ఎం ను కోరారు.సింగరేణి సంస్థ ఏర్పాటుచేసిన పోతన కాలనిలో గత నెల రోజులుగా పర్మినెంట్ ఎలక్ట్రిషియన్ని నియమించకపోవడం వలన 1190 పోతన కాలని కార్మిక కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి షిఫ్టు కార్మికులు డ్యూటి చేసి వచ్చిన తరువాత నిద్ర లేని పరిస్థితులు ఉన్నాయి.దాని వలన తరువాత డ్యూటిలో కూడా కార్మికుని నిద్ర మత్తులో సెఫ్టి విఘాతం కలిగే అవకాశం ఉంది.అంతే కాకుండా వేసవి సెలవుల్లో పిల్లలు కూడా ఇంట్లోనే ఉండడం వలన తీవ్ర ఉక్కపోతతో ఇబ్బందులకు గురి అవుచున్నారు.కావున వెంటనే పోతన కాలని సబ్ స్టేషనికి పూర్తిస్థాయిలో ఎలక్ట్రిషియన్న పర్మినెంటుగా నియమించాలని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం తరుపున ఆర్జి టు జనరల్ మేనేజర్ ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అబ్బు శ్రీనివాస్ రెడ్డి మామిడి తిరుపతి మల్లేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి కమలాకర్ బండి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన మండల పశువైద్య అధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 12 :** రామగిరి మండల పశు వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ రెడ్డి బదిలీపై కరీంనగర్ కు వెళ్లారు. మండలంలో ఎంతో గానో నిబంధతో విదులు నిర్వహించి కరింనగర్ ఉమ్మడి జిల్లా లోని మున్సిపల్ కార్పొరేషన్ కు బదిలి పైన వెళ్ళటం జరిగింది. మండలంలో పశువు వైద్య అధికారి దుర్గా ప్రసాద్ రెడ్డి గత 7 ఏండ్లు గా మండలంలో పని చేసి అందరి మన్ననలు పొందిన వ్యక్తి రామగిరి మండలం లో పని చేసిన వెటర్నరీ డాక్టర్ దుర్గాప్రసాద్ రెడ్డి కరీంనగర వెళ్ళారు ఆయన స్థానం లో ముత్తారం మండల పశువైద్య అధికారి డాక్టర్ కల్యాణి కి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## సతీ సమేతంగా పూజల్లో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 12 :** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సతీసమేతంగా శనివారం పూజల్లో పాల్గొన్నారు.చిన్న హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఓదెల మండలం, రూపునారాయణపేట గ్రామంలోని శ్రీ భక్తంజనేయ స్వామి దేవాలయం శివ పంచాయతన నవగ్రహ మరియు ఆలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం రోజున ఆలయంలో అర్చన హొమ బలిహరణ మరియు నవగ్రహ పూజ మహొత్సవ కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దు

**-ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 12 :** అరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దని ప్రభుత్వ మద్దతు ధర ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ షేక్ సబేరా బేగం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి లు అన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం బుగ్గ రాజేశ్వర తండా గ్రామపంచాయతీలో స్థానిక ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం రిబ్బన్ కత్తిరించి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అక్కడ ఏఎంసీ చైర్మన్ సాభేరా బేగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కోసం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీతో పాటు రైతు భరోసా రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని ఆమె గుర్తు చేశారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో మల్కపేట నైన్త్ ప్యాకేజీ కాల్వ ద్వారా మల్కాపేట రిజర్వాయర్ నుంచి ప్రభుత్వ విప్పు వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్,సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ద్వారా ప్రభుత్వాన్ని ఒప్పించి నీటిని విడుదల చేసుకోవడం జరిగిందని అట్టి నీటితో ఈ ప్రాంత రైతులు వారి పంటలు ఎండిపోకుండా కాపాడు కోగలిగినారని ఆయన గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం సొసైటీల ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను తప్పించి ఐకెపి సంఘాల మహిళలకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యతలను అప్పగించడం హర్షించదగిన విషయమన్నారు. యువకులను వ్యాపార రంగంలో ప్రోత్సహించడానికి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం రాజీవ్ యువశక్తి పథకాన్ని అమలు చేస్తుందని ఈనెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకుని యువకులు సద్విని చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వాహకులు రైతులకు ఒకరికొకరు పరస్పర సహకారం చేసుకొని మీకు కేటాయించిన రైస్ మిల్లులకు వెంట వెంట ధాన్యాన్ని తరలించాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్, ఎం సి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, డైరెక్టర్లు భూమిరెడ్డి , పొన్నాల తిరుపతిరెడ్డి, గణేష్ నాయక్, మెండే శ్రీనివాస్ యాదవ్ గంట చిన్న లక్ష్మీ బుచ్చా గౌడు , కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారి బాల్రెడ్డి, అనిల్ నాయక్ ఐకెపి మహిళలు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యలో సంస్కృతం ద్వితీయ భాషగా పెట్టే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 12 :** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కృతం ద్వితీయ బోధన భాషగా పెట్టాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ జారీచేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, ఇది మాతృ భాష తెలుగుకు గొడ్డలి పెట్టులాంటిదనీ, పి.జి స్థాయి వరకు తెలుగును తప్పనిసరిగా అమలు చేయాలని తెలంగాణ వివేక రచయితల సంఘం అధ్యక్షుడు డా.వాసరవేణి పరశురాం డిమాండ్ చేశారు. ఈసందర్భంగా యెల్లారెడ్డిపేటలో 12-04-2025న డా.వాసరవేణి పరశురాం మాట్లాడుతూ మాతృ భాష తెలుగును రక్షించే బాధ్యత రెండు తెలుగు రాష్ట్రాల్లో పుట్టిన ప్రతి ఒక్కరిదనీ ,2020 జాతీయ విద్యావిధానంలో మాతృభాషకు అత్యంత ప్రాధాన్యత నిచ్చిందనీ ఇటువంటి తరుణంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యలో సంస్కృతం ద్వితీయ భాషగా ప్రవేశపెట్టాలని ఉత్తర్వులు జారీ చేయడం తెలుగు భాషా సంస్కృతులను కనుమరుగు చేయడమేనన్నారు. సంస్కృతం సబ్జెక్టు తీసుకున్న వారు హిందీ, ఇంగ్లీష్, తెలుగులో జవాబులు రాయవచ్చుననే సౌకర్యంతో తెలుగును పక్కనపెడుతారనీ తెలుగు ఉనికికే ప్రమాదం అన్నారు. ఇప్పటికే ప్రైవేటు కళాశాలల్లో 99శాతం తెలుగు భాషా బోధన జరుగటంలేదనీ, ఈ ఉత్తర్వులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో తెలుగు పూర్తిగా కను మరుగై పోతుందన్నారు. అసలు మాతృ భాషలోనే మానసిక వికాసం ఎక్కువగా జరుగుతుందనీ, ఒత్తిడి ఉండదన్నారు. జపాన్,సింగాపూర్, మొదలగు దేశాల్లో వారి మాతృభాషలోనే విద్యాబోధన చేస్తూ పరిశోధనలో, వృద్ధిలో ముందు ఉన్నారన్నారు. తెలంగాణలో ప్రభుత్వం పి.జి వరకు తెలుగును నిర్బంధంగా అమలుచేయాలని పరశురాం డిమాండ్ చేశారు.

# అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 12 :** సుందరకాండ మోషన్ పిక్చర్స్, అమరావతి మూవీ మేకర్స్ పథకం పై ధన్ రాజు లెక్కల దర్శకత్వంలో, గరుడ వేగా అంజి, అశోక్ ఆర్ఎన్ఎస్ నిర్మాణ సారథ్యంలో తెరకెక్కిన చిత్రం హే చికీతా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని సినీ దర్శకుడు ధన్ రాజ్ లెక్కల తెలిపారు.శనివారం దర్శకుడు ధన్ రాజ్ సినిమా గురించి విలేకరులతో మాట్లాడుతూ వివరించారు.అభినవ్, దివిజా ప్రభాకర్, తన్మయి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమా గ్రామీణ వాతావరణం నేపథ్యంలో సాగుతుందని, వ్యవసాయం చేసే రైతుకు పెళ్లి చేసుకోవడానికి పిల్లనివ్వక పోవడం, వ్యవసాయాన్ని చిన్న చూపు చూడకూడదనే కాన్సెప్ట్ తోపాటు ఫ్యామిలీ, ఎంటైర్టైన్మెంట్, యువత కు సందేశమిచ్చే రీతిలో చిత్రాన్ని రూపొం దించామని దర్శకుడు తెలిపారు.కథ, మాటలు, పాటలు, సంగీతం, ఫోటో గ్రఫీ చిత్రనికి హైలెట్ గా ఉంటాయని ధన్ రాజ్ అన్నారు. చిత్ర నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ కార్యక్రమాలు హైదరాబాద్ స్టూడియోలో నడుస్తున్నా యనీ దర్శకుడు ధన్ రాజ్ లెక్కల అన్నారు. గరుడవేగా అంజి ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డారని, హేచికీతా సినిమాలో నటించిన నటీ, నటులు, సాంకేతిక వర్గానికి, చిత్ర షూటింగుకు సహకరించిన జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్, జగిత్యాల డిఎస్పీ రఘు చందర్, జగిత్యాల రూరల్, టౌన్ సీఐలు కృష్ణారెడ్డి, వేణుగోపాల్, పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు, అధికారులు,ఉద్యోగులకు చిత్ర యూనిట్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ చిత్రంలో జగిత్యాలకి చెందిన జబర్దస్త్ అజయ్,మై విలేజ్ షో అంజిమమా, డ్యాన్సర్ రాకేష్, కొత్తపల్లి శ్రీను, సంధ్యారాణి,అలేఖ్య,రాపర్తి రవి,పోలీస్ మల్లయ్య,లెక్కలనారాయణల, మాణిదీప్ రావు, రఘులు అసిస్టెంట్ డైరెక్టర్లుగా అవకాశం లభించింది. సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, ఎడిటర్ బలగం మధు, కోర్యోగ్రాపర్ గా ఈశ్వర్ పెంటి వ్యవహరించిన హే చికితా సినిమాను మే లేదా జూన్ నెలలో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోందని దర్శకుడు ధన్ రాజ్ లెక్కల తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 12 :** కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామంలో కరీంనగర్ కు చెందిన సన్ రైజ్ హాస్పిటల్ వారు శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీగా స్పందన లభించింది. సుమారు 200 పైచిలుకు రోగులకు వైద్య చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇందులో ఉచితంగా షుగర్ పరీక్షలు మరియు ఈసీజీ, మరియు జనరల్ ఫిజీషియన్ మరియు ఇతరత్రా వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. అలాగే ఈసీజీలో తేడా ఉన్నచో కరీంనగర్ కు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రొంపి కుంట తాజా మాజీ సర్పంచ్ కటకం రవీందర్, డాక్టర్ సాయి కిరణ్, క్యాంపు మేనేజర్ కొత్తూరు రాజేందర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి తోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 12 :** ఎల్లారెడ్డిపేట మండలంలో హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.జయంతి సందర్భంగా ఆలయ అర్చకులు రాచర్ల దయానంద్ శర్మ, రాచర్ల హనుమాన్ శర్మ, గొంగల్లా ఉమాశంకర్ పంతులు, గోపాల శర్మ నవీన్ శర్మల ఆధ్వర్యంలో గణపతి పూజ, అష్టదిక్పాలక పూజ సూక్తంతో అభిషేకం చందనం పూసి, జిల్లెడు పూలు, జిల్లెడి ఆకులతో వివిధ రకాల పూలతో అభరణాలతో అలంకరణలు చేశారు.నవగ్రహ పూజ,ప్రత్యేక పూజలు చేశారు.మండల వ్యాప్తంగా శ్రీ ఆంజనేయ స్వామి మాలదారులు భక్తి పాటలతో భజనలు చేశారు.ఆలయాలు అన్ని శ్రీరామ, శ్రీ ఆంజనేయ స్వామి నామరస్మరణతో మారుమోగాయి.ఈ సందర్భంగా ఆయా ఆలయాలలో పులిహోర, సిరా ప్రసాదం తీర్థప్రసాదాలు అన్న ప్రసాదాలు వితరణ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ , టీఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు ఆయా గ్రామాల్లోని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

## ఘనంగా కొనసాగుతున్న పోచమ్మ తల్లి కొలుపు వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 12 :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది,న రెండు రోజులపాటు జరిగే పోచమ్మ కొలుపు కార్యక్రమం శనివారం భూలక్ష్మి వద్ద పెద్ద పట్నం , పోతరాజు ఆటలతో గ్రామస్తుల మధ్య పండుగ వాతావరణంతో అంగరంగ వైభవంగా జరుగుతుంది. అలాగే గోకుల్ నగర్ లోని ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన చేసి పట్నంతో సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం జరిగింది. గ్రామ దేవతల ప్రతిష్టాపనకు భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. పొలిమేర మరియు అమ్మవాళ్ల వద్ద పూజలు నిర్వహించడం జరుగుతుంది.ఇప్పటికే పోచమ్మ కొలుపు కొరకు ఆయా గ్రామాల్లోని ప్రజల బంధుమిత్రులు కల్వచర్లకు చేరారు. ఆదివారం బలి కార్యక్రమం నిర్వహించి కొలుపు ఉత్సవాలు ముగిస్తారు.

# టీజీఎన్పీడీసీల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 12 : ఐఫోన్ (ఐవోయస్ ) ఉపయోగించే విద్యుత్ వినియోగ దారులకు టీజీఎన్పీడీసీల్ యాప్ ను అందుబాటులోకి తీసుకువచ్చామని జగిత్యాల సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ సాలియానాయక్ పేర్కొన్నారు. ఐఫోన్ లో యాప్ స్టోర్ నుండి టీజీఎన్పీడీసీల్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడంలో భాగంగా సాంకేతికంగా




మరిన్ని అంశాలు జోడించి టీజీఎన్పీ డీసీల్ యాప్‌ను రూపొందించడం జరిగిందని, వినియోగదారుల సౌకర్యార్థం 20 ఫీచర్లతో కూడిన టీజీఎన్పీడీసీల్ యాప్ సేవలు అందిస్తున్నామని చెప్పారు . ఇక నుండి ఐఫోన్ (ఐవోయస్) ఉపయోగించే వినియోగదారులు తమ నెల వారి విద్యుత్ బిల్లులు ఐఫోన్ నుంచి చెల్లించవచ్చని చెప్పారు. 20 ఫీచర్లను టీజీఎన్పీడీసీల్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. యాప్ లో రిపోర్ట్ ఆన్ ఇన్సిడెంట్, కన్స్యూమర్ గ్రీవెన్సెస్, న్యూ కంప్లైంట్, కంప్లైంట్ స్టేటస్,రి ఓపెన్, సెల్ఫ్ రీడింగ్, పే బిల్స్, బిల్ హిస్టరీ, ఆన్ లైన్ పేమెంట్ హిస్టరీ, కొత్త సర్వీస్ స్థితి, లింక్ ఆధార్, మొబైల్, డొమెస్టిక్ బిల్ క్యాలిక్యులేటర్, కొత్త కనెక్షన్ ఎలా తీసుకోవాలి, పేరు , లోడ్ మార్పు గురించి, పవర్ కంజంప్షన్ గైడ్ లైన్స్, టారిఫ్ డీటెయిల్స్, ఎనర్జీ సేవింగ్ టిప్స్, సేఫ్టీ టిప్స్, ఫీడ్ బ్యాక్, మై అకౌంట్, వినియోగదారుల బిల్లు సమాచారం, వినియోగదారుల పరిధిలోని అధికారి వివరాలు, కాంటాక్ట్ ఆజ్ ఉంటాయని తెలిపారు.

# నేతల మధ్య సమన్వయానికి తన వంతు కృషి చేస్తా

**-తాజా పరిణామాలపై అధిష్టానానికి నివేదిస్తా**

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 12 : నేతల మధ్య సమన్వయానికి తన వంతు కృషి చేస్తానని, తాజా పరిణామాలపై సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లకు నివేదిస్తానని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 120 ఏళ్ల చరిత్ర గల పార్టీ అని, ఒకే కుటుంబంలోని సభ్యుల మధ్యనే బేధాభిప్రాయాలు ఉంటాయని, కాంగ్రెస్ పార్టీలో వ్యక్తిగత స్వేచ్ఛ, స్వాంత్రత్యం ఎక్కువఉంటుందన్నారు. జగిత్యాలలో ఇటీవలే జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడి, ఆదివారం హైద్రాబాద్ లో పిసిసికి నివేదిస్తానన్నారు. మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి,ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ల మధ్య సయోధ్యకు కృషి చేస్తానన్నారు.

# ఘనంగా హనుమాన్ విజయోత్సవ వేడుక

చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 12 : రాయికల్ పట్టణంలోని నాగారం హనుమాన్ ఆలయంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితుల మంత్రోత్సవాలతో స్వామివారికి 54 కలిశాలతో ఘనంగా అభిషేకాన్ని నిర్వహించారు. జయంతి ఉత్సవానికి హనుమాన్ మాల ధార స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ సీతమ్మను కనుగొన్న



ఆనందంలో హనుమంతుడు అశోక వనాన్ని ధ్వంసం చేసి,రావణ సైనికుల ను హతమారుస్తాడని అనంతరం రావణాసురుని సైన్యం హనుమంతుని తోకకు నిప్పంటించగా ఆ తోకతో హనుమంతుడు సగం లంకను దహనం చేయగా హనుమంతుడు రావణ సైన్యంపై విజయం సాధించినందుకు గుర్తుగా చైత్ర శుద్ధ పౌర్ణమి రోజును హనుమంతుని విజయోత్సవంగా, జయంతిగా హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపడుతారు. కేశవ్ నగర్ హనుమాన్ ఆలయంలో భక్తులకు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,ధర్మకర్తలు రాయుళ్ల ప్రభాకర్,ఓజ్జాల రాజిరెడ్డి,నోముల జ్యోతి, సందేల గణేష్,కల్లెడ రాజు,సిర్ప మణిదీప్, అర్చకులు మునుగోటి భరత్ శర్మ,సాయి, సుధీర్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**-ధర్మపురికి పోటెత్తిన భక్తులు**

**-ఆలయంలో ప్రత్యేక పూజలు**

చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 12: ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి క్షేత్రం లో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయాలు ప్రత్యేక పూజలు చేసి అన్నదానాలు జరిపారు. ధర్మపురి పుణ్యక్షేత్రంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ధర్మపురి క్షేత్రానికి భక్తుల తాకిడి అధికమైంది హనుమాన్ భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నాన ఆచరించి ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంతో పాటు అన్ని అనుబంధాలయాలు స్వామివారాలను దర్శించుకొని పూజలు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ



స్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.అదేవిధంగా హనుమాన్ భక్తులకు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అక్కినేపల్లి సునీల్ ఉదయం హనుమాన్ భక్తులకు అల్పాహార వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, ఆలయ కార్యనిర్వాహక అధికారి శ్రీనివాస్, ధర్మకర్తలు నేదునూరి శ్రీధర్,గుడ్ల రవీందర్, రాపర్తి సాయికిరణ్, ఎదులపురం మహేందర్,స్తంభం కాడి గణేష్,బొల్లారపు పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పేట భాస్కర్‌కు సన్మానం



చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 12 : రాజకీయ విశ్లేషకుడు, గాయకుడు డాక్టర్ పేట భాస్కరకు ఇటీవల డాక్టరేట్ అందుకున్న సందర్భంగా శనివారం జగిత్యాల కు విచ్చేసిన సందర్భంగా కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు ఘనంగా సన్మానించారు. డాక్టర్ పేట భాస్కర్ కళా రంగానికి, రాజకీయ రంగంలో అందిస్తున్న సేవలు ముందు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయాని కళాశ్రీ గుండేటి రాజు కొనియాడారు. డాక్టర్ పేట భాస్కర్ మాట్లాడుతూ జగిత్యాల ప్రాంత వాసుల ఆదరాభిమానాలు వేల లేనివని మీ ప్రోత్సహం తనకు మరింత భాద్యతను పెంచుతాయాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలె శంకర్, దుమాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువతి వివాహానికి ఆర్థికసాయం



చురకలు విలేకరి, బుగ్గారం, ఏప్రిల్ 12 : జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన తల్లిదండ్రులు లేని నిరుపేద యువతి వివాహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల సుభాష్ రూ.5వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సగౌడ్, రాజన్న, శ్రీనివాస్, రామాగౌడ్, అహ్మద్, షరీఫ్, సత్తన్న, కలీం తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులో భారీ అగ్నిప్రమాదం



చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 12 : మెట్ పల్లి మండలం కొండ్రికర్ల గ్రామ శివారులోని మహాలక్ష్మి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.స్థానికులు, రైస్ మిల్లు నిర్వాహకులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు తెలవారు జామున అనుకోకుండా అగ్నిప్రమాదం సంభవించడంతో అక్కడ ఉన్న కూలీలు మిల్లు యజమాని గంగారెడ్డి సంఘటన స్థలానికి చేరుకునే సరికే 5000 క్వింటాళ్ల వరి ధాన్యం 85వేల గోన సంచులు దగ్ధమైనట్లు తెలుపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఫైర్ సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.ఈ ప్రమాదంలో సుమారు రెండు కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేస్తున్నారు.

## రాజ్యలక్ష్మి సేవాసమితి ఆధ్వర్యంలో వాటర్ బాటిళ్ల పంపిణీ

చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 12 : హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టు లో కరీంనగర్ కు చెందిన రాజ్యలక్ష్మి సేవాసమితి అధ్యక్షురాలు పూరెల్ల సరోజ ఆధ్వర్యంలో 2000 వాటర్ బాటిళ్లను కొండగట్టుకు వచ్చే దీక్ష స్వాములకు అలాగే గుట్టపైన శానిటేషన్ చేసే సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ సరోజ మాట్లాడుతూ భక్తులకు సేవ చేయడం చాలా ఆనందం కలిగిందన్నారు. పలు సేవా సంఘాల వారు దీక్షాపరులకు, భక్తులకు అన్నదానం, అల్పాహారం, మజ్జిగ, మంచినీళ్ల ప్యాకెట్లు అందజేశారు.



# మహిళా సాధికారతే సర్కార్ లక్ష్యం

**-మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు**
**-ఈ- ఆటో డ్రైవింగ్ శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఏప్రిల్ 12 :** మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మోవో సొసైటీ సహకారంతో ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు.అందులో భాగంగానే మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చ డానికి ప్రభుత్వం ఇప్పటికే స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఆ క్రమంలోనే మహిళలకు ఎలక్ట్రికల్ ఆటోలు నడపడంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం మొదలు పెట్టిన మహిళలకు ఉద్దేశించిన సంక్షేమ పథకాల ద్వారానే మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు మేలు చేకూరిందని, ప్రయాణాలకు అయ్యే ఖర్చు ఇప్పుడు వారి కుటుంబాలకు మిగులుగా మారిందన్నారు.ఎలక్ట్రికల్ ఆటోలు నడపటంలో మహిళలకు శిక్షణ ఇవ్వడమే కాకుండా ఆటోల కొనుగోలు కోసం వారికి పెట్టుబడి సాయమందిస్తామన్నారు.మహిళలు టీవీ సీరియళ్లకు పరిమితం కాకుండా ప్రభుత్వపరంగా కల్పించే అవకాశాలతో ఉపాధి పొందాలన్నారు. ఈ-ఆటోల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవచ్చని, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందగలుగుతారని ఆయన పేర్కొన్నారు. పెరుగుతున్న జీవన ప్రమాణాలకు, ఖర్చులకు అనుగుణంగా సంపాదించడం తప్పనిసరి అయిన పరిస్థితుల్లో మహిళలు కూడా సంపాదిస్తే వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయన్నారు.రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభారాణి మాట్లాడుతూ మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఇంతకుముందు మహిళలకు బ్యూటీషియన్, టైలరింగ్ వంటి వాటిల్లో మాత్రమే శిక్షణ ఇవ్వగా ఇప్పుడు డ్రైవింగ్ లోను శిక్షణ ప్రారంభించామన్నారు. మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ ద్వారా ఇప్పటికే హైదరాబాదులో చాలామంది ఉపాధి పొందుతున్నారని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో మొబైల్, టీవీ, మోటార్ రంగంలోనూ మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని శోభారాణి వివరించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకుల మంజూరు వంటివి ఇందులో భాగమని అన్నారు. మహిళ ఆటో డ్రైవర్లు నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరుస్తారని తెలిపారు. ప్రజా రవాణాను మహిళలే ఎక్కువగా ఉపయోగిస్తారని, ఆ రవాణా సాధనాలను నడిపించేవారు కూడా మహిళలే అయి ఉండాలని అన్నారు. కరీంనగర్ లో ప్రవేశపెట్టిన ఈ డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకొని దేశంలోని మహిళలకు కరీంనగర్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా ప్రాంగణంలో వివిధ శిక్షణలు పొందిన పలువురు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మోవో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జై భారతి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మేనేజర్ సుధా రాణి, సీఐ శ్రీలత, జిఎం సుభద్ర, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఏ రకమైన అవినీతి చేసినా చెక్ పెడుతున్నది బీఆర్ఎస్

**-రేవంత్ రెడ్డికి రక్షణ కవచంలా నిలిచి కాపాడుతున్నది బీజేపీ**
**-నిజంగా బీజేపీ - కాంగ్రెస్ ఒక్కటి కాకపోతే హెచ్ సియు భూముల స్కాంలో వెంటనే విచారణకు ఆదేశించండి**
**-ఆర్.బి.ఐ సిబిఐ సివిసి ని రంగంలోకి దించాలని కేంద్ర బీజేపీ సర్కార్ ను డిమాండ్ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 12 :** కంచ గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ భూముల వ్యవహారం వెనుక రూ.10 వేల కోట్ల కుంభకోణం దాగివుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం కరీంనగర్ శివారులోని చింతకుంట వద్ద బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కేటీ రామారావు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీకాన్ సంస్థతో టీజీఐఐసీ ఒప్పందం చేసుకునేనాటికి 400 ఎకరాల భూమి నిషిద్ధ జాబితా లోనే ఉన్నది. మరి తనకు చెందని, తన పేరిట ఎలాంటి హక్కు పత్రాలూ లేని భూమిని టీజీఐఐసీ ఎలా తాకట్టు పెట్టిందని ప్రశ్నించారు.ల్యాండ్ రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కాకుండానే ఆ భూమి తనదే అన్నట్టుగా రూ.10 వేల కోట్ల రుణం ఎలా తీసుకున్నది? 'హక్కులు లేకుండానే టీజీఐఐసీ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను ఎలా కుదువ బెట్టింది? సామాన్యులకు రుణాలిచ్చేందుకు డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించి, ఫీల్డ్ వెరిఫికేషన్ చేసే బ్యాంకు అధికారులు.. సేల్‌డీడ్ లేని భూమికి ఆర్‌బీఐ నిబంధనలను కాలరాసి రూ.10 వేల కోట్ల రుణం ఎలా మంజూరు చేశారు? ఇందులోని అంతర్యమేంటని, ఇదంతా అవినీతి అక్రమాల్లో భాగమేనని ఆరోపించారు. అటవీ, పర్యావరణ, ఫారెస్ట్ చట్టాలు, ఆర్బీఐ నిబంధనలను తుంగలో తొక్కి, భూముల తాకట్టు పేరిట రూ.10 వేల కోట్ల దోపిడీకి కాంగ్రెస్ ప్రభుత్వం పథకం రచించిందని విమర్శించారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో భూ కుంభకోణానికి రేవంత్‌రెడ్డే పాత్రధారి, సూత్రధారి! ఓ బీజేపీ ఎంపీ సహకారంతో ఆయన నేరపూరిత కుట్రకు పాల్పడ్డారు.దీనిపై రిజర్వ్ బ్యాంక్, సెబీ, విజిలెన్స్ కమిషన్, సీబీఐ, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్‌కు ఫిర్యాదు చేస్తాం. కేంద్రం తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఇంటి పార్టీగా.. కోట్లాది ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నది బీఆర్ఎస్ అని, 24 సంవత్సరాలు నిండి 25వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న శుభ సందర్భం లో బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాలను లక్షలాది మందితో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి వద్ద నిర్వహించనున్న బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు సతీష్ కుమార్, రసమయి బాలకిషన్ కొప్పుల ఈశ్వర్ పుట్ట మధుకర్ దాసరి మనోహర్ రెడ్డి కోరు కంటి చందర్ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్ పాడి కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం




**-అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి.**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 12 :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్, విద్యానగర్, శివవీధిల్లోని అల్ఫోర్స్ పాఠశాలల్లో యూకెజి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా డా.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రారంభం నుంచే నాణ్యమైన విద్యను అందించాలని, వారికి అన్ని విషయాల పట్ల అవగాహన వచ్చే విధంగా ప్రోత్సహం అందించాలన్నారు. తల్లిదండ్రులు సైతం పిల్లలను ప్రోత్సహిస్తూ పలు విషయాల పట్ల సమగ్రంగా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ టైనీ టాట్స్‌లో ఘనంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాల పంపిణీ



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 12 :** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే నాణ్యత విద్యను అందించాలని మరియు వారికి అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ప్రోత్సాహం అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి గ్రాడ్యుయేషన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యత విద్యను అందించడం ద్వారా వారికి పలు విషయాలలో పట్టు వస్తుందని మరియు విషయాల పట్ల పరిజ్ఞానం పెంచుకోవడంతో వివిధ పోటీ పరీక్షలలో అగ్రగామిగా ఉంటారని చెప్పారు. తల్లిదండ్రులు సైతం పిల్లలకు నాణ్యతమైన విద్యతో పాటు ప్రోత్సాహంతో అందిస్తూ పలు విషయాల పట్ల సమగ్రంగా అవగాహన పెంపొందించాలని సూచించారు.పాఠశాల విద్యా ప్రణాళికలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను ప్రధానం చేయడం జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.పాఠశాలలో యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పట్టాలను పంపిణీ చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ చాలా చక్కటి వినూత్నంగా కార్యక్రమాన్ని చేపడుతున్న నరేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి పలు నాటికలు' నృత్యాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో అక్షరాభ్యాసం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 12 :** రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని ఐదవ అంగన్వాడి సెంటర్ లో అక్షరాభ్యాసాన్ని శనివారం నిర్వహించారు. ఆయా అంగన్వాడి సెంటర్ లో చిన్నారులను వారి తల్లిదండ్రులు తీసుకువచ్చి చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. అలాగే చిన్నారులను తప్పకుండా అంగన్వాడీ సెంటర్లకు పంపాలని అంగన్వాడీలో తల్లులకు పౌష్టికరమైన ఆహారం ఇవ్వడం జరుగుతుందని అలాగే చిన్నారులకు సైతం పౌష్టిక ఆహారం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వసంత ఏఎన్ఎం శోభరాజ్ ఏఎన్ఎం స్వరూప ఆశా వర్కర్ లక్ష్మి ఆయా ఘట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.